దక్షిణ మధ్య రైల్వే
Follow us on @SCRailwayIndia
ద.మ. రైల్వే యొక్క టెండరు ప్రకటనల వివరాలను మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.inపై చూడవచ్చును.

ఇ-టెండరు కోరుతూ ప్రకటన
(http://ireps.gov.in ద్వారా)

P.R.O.0944

దిగువ పనుల కొరకు భారత రాష్ట్రపతి తరపున సీనియర్ డివిజినల్ ఎలక్ట్రికల్ ఇంజినీర్, ట్రాక్షన్ డిస్ట్రిబ్యూషన్, సికింద్రాబాద్ వారు సింగిల్ ప్యాకెట్ టెండరింగ్ విధానంలో ఇ-టెండరు కోరుతున్నారు.

01 NIT No: C/E.29/TRD/ SC/ 29/ 2024-2025, పని పేరు: టెండరు నం. C/E.29/TRD/ SC/ 29/ 2024-2025, తేది: 22-08-2024. JMKT: BPQ-KZJ సెక్షన్ (కి.మీ. 353/702)పై OPL & HSP స్టేషన్ మధ్య ఫోర్ లేన్ ROB ప్రతిపాదిత నిర్మాణంకు సంబంధించి TRD మోడిఫికేషన్స్. **ప్రకటిత వ్యయం: రూ. 67,72,241.72, పూర్తి చేయు కాలం:** 3 నెలలు, **ముగింపు తేది:** 20-09-2024న, 15.00 గం.

1) బిడ్ డాక్యుమెంటు మరియు ఇతర వివరాల కొరకు వెబ్‌సైట్ **http:// ireps.gov.in**కు లాగిన్ కాగలరు.
2) టెండరుదార్లు ఇ-టెండరింగ్ ద్వారా మాత్రమే పాల్గొనవలెను మరియు మ్యాన్యువల్ ఆఫర్లు పరిశీలించబడవు.
3) టెండరు ఫారం ధర &బయానాను ఆన్‌లైన్ చెల్లింపుల ద్వారా మాత్రమే చెల్లించాల్సిందిగా కాగోరు టెండరుదారులందరు కోరబడుచున్నారు.
4) GSTIN ఐడెంటిఫికేషన్ నెం.లు పొందవల్సిందిగా మరియు తమ ఆఫర్లతో పాటు దాఖలు చేయవల్సిందిగా కాగోరు టెండరుదారులందరు కోరబడుచున్నారు.
5) టెండరు దాఖలుచేయు కాలవ్యవధి యొక్క ప్రారంభ తేదీ వరకు టెండరుదారు ఏదేని సవరణల (ఆన్‌లైన్‌పై మాత్రమే జారీచెయ్యబడును) కొరకు గమనించగలరు.

సీనియర్ డివిజినల్ ఎలక్ట్రికల్ ఇంజినీర్ / TRD/సికింద్రాబాద్

ఇ-టెండరు కోరుతూ ప్రకటన
(http://ireps.gov.in ద్వారా)

P.R.B.0947

దిగువ పనుల కొరకు భారత రాష్ట్రపతి తరపున సీనియర్ డివిజినల్ ఎలక్ట్రికల్ ఇంజినీర్, ట్రాక్షన్ డిస్ట్రిబ్యూషన్, సికింద్రాబాద్ వారు సింగిల్ ప్యాకెట్ టెండరింగ్ విధానంలో ఇ-టెండరు కోరుతున్నారు.

01 NIT No: C/E.29/TRD/ SC/ 26/ 2024-2025, పని పేరు: టెండరు నం. C/E.29/TRD/ SC/ 26/ 2024-2025, తేది: 21-08-2024. SC డివిజన్: SC డివిజన్ 4G LTE R డెవలప్‌మెంట్‌కు సంబంధించి 25kv ATs ఏర్పాటుకు సంబంధించి TRD ఏర్పాట్లు. **అంచనా వ్యయం: రూ. 13,68,56,784.74, పూర్తి చేయు కాలం:** 180 రోజులు, **ముగింపు తేది:** 17-09-2024న, 15.00 గం.

1) బిడ్ డాక్యుమెంటు మరియు ఇతర వివరాల కొరకు వెబ్‌సైట్ **http:// ireps.gov.in**కు లాగిన్ కాగలరు.
2) టెండరుదార్లు ఇ-టెండరింగ్ ద్వారా మాత్రమే పాల్గొనవలెను మరియు మ్యాన్యువల్ ఆఫర్లు పరిశీలించబడవు.
3) టెండరు ఫారం ధర &బయానాను ఆన్‌లైన్ చెల్లింపుల ద్వారా మాత్రమే చెల్లించాల్సిందిగా కాగోరు టెండరుదారులందరు కోరబడుచున్నారు.
4) GSTIN ఐడెంటిఫికేషన్ నెం.లు పొందవల్సిందిగా మరియు తమ ఆఫర్లతో పాటు దాఖలు చేయవల్సిందిగా కాగోరు టెండరుదారులందరు కోరబడుచున్నారు.
5) టెండరు దాఖలుచేయు కాలవ్యవధి యొక్క ప్రారంభ తేదీ వరకు టెండరుదారు ఏదేని సవరణల (ఆన్‌లైన్‌పై మాత్రమే జారీ చెయ్యబడును) కొరకు గమనించగలరు..

సీనియర్ డివిజినల్ ఎలక్ట్రికల్ ఇంజినీర్ / TRD/సికింద్రాబాద్
A1092

తదుపరి టెండరు నిబంధనలు/వివరాల కోసం మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్ కోసం వెబ్‌సైట్ https://www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.in దర్శించండి

సర్కారు వైద్యం.. అందని దైన్యం

- బయ్యారం, గంధంపల్లి హెహెచ్‌సీల్లో సిబ్బంది కొరత
- ప్రజలకు అందని ద్రాక్షగా మారిన ప్రభుత్వ వైద్యం
- దృష్టి సారించని వైద్యాధికారులు

బయ్యారం, ఆగస్టు 23 : గిరిజన గ్రామాల ప్రజలకు సర్కారు వైద్యం.. అందక పోవడం దైన్యంగా మారింది. అత్యధికంగా గిరిజనులు ఉండే మండలంలో సేవలందించేందుకు బయ్యారం, గంధంపల్లి వైద్య శాలలతో పాటు 15 సబ్ సెంటర్ (పల్లె దవాఖానాలు) ఉన్నాయి. రెండు ఆరోగ్య కేంద్రాల్లో సిబ్బంది కొరత ఉండడంతో ప్రభుత్వ వైద్య సేవ లందక గిరిజన ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. బయ్యారం పీహెచ్‌సీ ఇరువై నాలుగు గంటల వైద్య శాల అయినా సరిపడా సిబ్బంది లేరు. ఇద్దరు వైద్యాధికారుల ఉండాల్సి ఉండగా ఒక్కరు కూడా రెగ్యూలర్ వైద్యాధికారి లేరు. కంబాలపల్లికి చెందిన వైద్యుడు డిప్యుటేషన్‌పై విధులు నిర్వర్తిస్తున్నారు. ముగ్గురు స్టాఫ్‌నర్స్‌లకు ఒక్కరూ కూడా లేక డెలివరీల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన స్టాఫ్ నర్స్‌తోనే ఓపీ విధులు నిర్వర్తించాల్సిన పరిస్థితి నెలకొంది. ఇద్దరు ఫీమేల్ హెల్త్ సూపర్‌వైజర్ హెల్త్ అసిస్టెంట్, ఎల్‌టీ, ఆరుగురు ఫస్ట్ ఏఎన్‌ఎం పోస్టులు ఖాళీ ఉన్నాయి. గంధంపల్లి పీహెచ్‌సీలో కాంట్రాక్ట్ పద్ధతిలో నియమిత మైన స్టాఫ్ మాత్రమే విధులు నిర్వర్తిస్తున్నారు. ఫార్మాసిస్ట్, ల్యాబ్ టెక్నీ షియన్, హెల్త్ అసిస్టెంట్, డేటా ఎంట్రీ ఆపరేటర్‌తో పాటు ఏడుగురు ఫస్ట్ ఏఎన్‌ఎం పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఇక్కడి హెచ్‌ఈవో ఉన్నా

సిబ్బంది కొరత ఉన్న బయ్యారం పీహెచ్‌సీ

డిప్యుటేషన్‌పై డీఎంహెచ్‌వో ఆఫీస్‌లో విధులు నిర్వర్తిస్తున్నారు. రెండు పీహెచ్‌సీల పరిధిలో ఇటీవల జరిగిన బదిలీల్లో 15 మంది మరోచోటుకు వెళ్లిపోయారు. వారి స్థానంలో ఒక్కరూ రాలేదు. రెండు పీహెచ్‌సీలలో ల్యాబ్ టెక్నీషియన్ లేక పోవడతో వైద్యశాలలో నిర్వహించాల్సిన షుగర్, ఆర్‌డీటీ, హిమెగ్లోబిన్,రక్త పూతలు, బ్లడ్ టైపింగ్, టీబీ, హెచ్‌ఐవీ, యూరిన్ వంటి పరీక్షలు చేయడం లేదు. టీ హబ్‌కు పంపాల్సిన శాంపిల్స్ సిబ్బంది తీసి పంపిస్తున్నారు. స్టాఫ్ నర్సులు లేక ప్రసవాల సంఖ్య తగ్గుముఖం పడుతున్నది. హెల్త్ అసిస్టెంట్, హెచ్‌ఈవోలేక పోవ డంతో సిబ్బందిపై పర్యవేక్షణ కరువైంది. వైద్య సిబ్బంది లేక పోవ డంతో ప్రభుత్వాస్పత్రికి వచ్చే వారు సరైన వైద్య సేవలందక ఇబ్బంది పడుతున్నారు. ఇక గ్రామాల్లోని సబ్ సెంటర్లలో మొదటి ఏఏన్‌ఎం లేక పోవడంతో పరిస్థితి చాలా అధ్వానంగా తయారైయింది. ఏజెన్సీ గ్రామాల్లో గిరిజన ప్రజలు రెండు నెలలుగా పెద్ద సంఖ్యలో విష జ్వరాల బారిన పడగా కొందరు మృతి చెందిన ఘటనలు ఉన్నాయి. ఇలాంటి సమయంలో గ్రామ స్థాయిలో ప్రభుత్వ వైద్యం అందక గిరిజ నులు ప్రైవేట్ దవాఖానలను అశ్రయించాల్సిన పరిస్థితి వస్తున్నది. దీంతో ఆర్థి కభారంతో ఇబ్బంది పడుతున్నారు. వైద్యశాలలకు కొన్ని రకాల మందులు, ఇంజెక్షన్ల సరఫరా లేక, సిబ్బంది కొరత తదితర కారణా లతో గిరిజనులకు ప్రభుత్వ వైద్యం అందని ద్రాక్షగా మారింది. ఇటీవల మండల పర్యటనకు వచ్చిన కలెక్టర్‌కు సిబ్బంది కొరత విషయాన్ని అక్కడి వైద్యులు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఇప్పటికైనా జిల్లా అధికా రులు స్పందించి సిబ్బందిని నియమించాలని ప్రజలు కోరుతున్నారు.

గంజాయి, డ్రగ్స్‌ను నివారించాలి

గార్ల లో ర్యాలీ తీస్తున్న పీవైఎల్ నాయకులు

గార్ల, ఆగస్టు 23 : గంజాయి, డ్రగ్స్‌ను నివారించాలని పీవైఎల్ రాష్ట్ర అధ్యక్షుడు సాగర్ అన్నారు. శుక్రవారం పీవైఎల్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...యువత డ్రగ్స్, గంజాయి బారిన పడి భవిష్యత్‌ను కోల్పో వద్దన్నారు. మద్యం అమ్మకాలు అరికట్టాలని, యువత బానిసలు కావొద్దన్నారు. ఈ కార్యక్రమంలో పీవైఎల్ నాయకులు వనమాల సత్యం రవి, పాపయ్య, రవి, నర్సయ్య, ఆంజనేయులు, సతీశ్, ప్రమోద్, రాజేవ్, పవన్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

క్షయ వ్యాధి నివారణకు పరీక్షలు

మహబూబాబాద్ రూరల్, ఆగస్టు 23 : క్షయ వ్యాధి నివారణకు పరీక్షలు చేయాలని సబ్ యూనిట్ అధికారి వడ్డెబోయిన శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం పట్టణ కేంద్రంలోని నిర్వహించిన క్షయ వ్యాధి పరీక్షల సెంటర్ పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సబ్ సెంటర్ల వారీగా చేసిన పరీక్షలను గవర్న మెంట్ దవాఖానలోని హబ్‌కు తరలించి పాజిటివ్ వచ్చిన వారికి ఉచితంగా మందులను అందజేస్తామన్నారు. డాక్టర్ కిరణ్మయి, ఏఎ న్‌ఎంలు విజయ కుమారి, సుమలత, శ్రీహరి పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

ఇనుగుర్తి, ఆగస్టు 23 : విద్యార్థులు సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని మహబూబాబాద్ రూరల్ సీఐ సర్వయ్య అన్నారు. మండల కేంద్రంలోని జడ్పీ పాఠశాలలో కేసముద్రం ఎస్సై మురళీ ధర్‌రాజు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయ న హాజరై మాట్లాడారు. అపరిచితులు, సైబర్‌నేరాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఏమైనా సమస్యలు ఎదురైతే వెంటనే డయల్100కు కాల్‌చేయాలన్నారు. విద్యార్థులు డ్రగ్స్‌కు అలవాటు పడి తమ భవిష్యత్‌ను నాశనం చేసుకోవద్దని సూచించారు. హెచ్‌ఎం రూపారాణి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సమాజ సేవే లయన్స్ సేవా తరుణి లక్ష్యం

పెద్దవంగర, ఆగస్టు 23 : సమాజ సేవే లక్ష్యంగా లయన్స్ సేవా తరుణి పని చేయడం జరుగుతుందని సేవా తరుణి ప్రతినిధి మాధ వపెద్ది వాణి అన్నారు. శుక్రవారం మండలంలోని రామ చంద్రూతండా, బంగారు చెలిమ ప్రాథమిక పాఠశాలలో లయన్స్ క్లబ్ బిజ్జాల రీతిక పుట్టినరోజు పురస్కరించుకొని 100 మంది విద్యా ర్థులకు నోట్ బుక్స్, వాటర్ బాటిల్స్, పెన్నులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం సతీశ్, దయాకర్, సేవా తరుణి ప్రతిని ధులు శైలజ, సబిత, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

నాన్ టీచింగ్ సిబ్బంది సమస్యలు పరిష్కరించాలి

ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షుడు కొత్తపల్లి రవి

పెద్దవంగర, ఆగస్టు 23 : తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కస్తూర్బాగాంధీ స్కూల్ అండ్ కాలేజీలల్లో పనిచేస్తున్న నాన్ టీచింగ్ సిబ్బంది సమస్యలు పరిష్కరించాలని భారత కార్మిక సంఘాల సమైక్య ఐఎఫ్‌టీయూ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు కొత్తపల్లి రవి అన్నారు. శుక్రవారం మండలంలోని చిన్నవంగర కేజీబీవీ నాన్ టీచింగ్ సిబ్బందితో ఆగస్టు 30న జరిగే చలో హైదరాబాద్ కరపత్రం విడుదల చేశారు. కార్యక్రమంలో ఏరియా కమిటీ కార్యదర్శి ఎండీ షరీఫ్, కేజీబీవీ సిబ్బంది పద్మ, సుమలత, లక్ష్మి, వెంకటమ్మ, సుమతి, లత తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

దంతాలపల్లి, ఆగస్టు 23 : సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని వైద్యాధికారి చైతన్య తెలిపారు. దంతాలపల్లి పీహెచ్‌సీ ఆధ్వ ర్యంలో శుక్రవారం మండలంలోని దొనకొండ గ్రామంలో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ చైతన్య గ్రామంలోని 106 మందికి వైద్య పరీక్షలు చేసి మందులు అందజేశారు. కార్యక్ర మంలో ఎంపీడీవో వివేక్ రామ్, ఎంపీవో అప్సర్‌పాషా, ఎంఎల్‌హె చ్‌పీ మహేశ్వరి, హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాస్, ఏఎన్‌ఎంలు సుభద్ర, అనూష, ఆశవర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

శిక్షణ తరగతులను విజయవంతం చేయాలి

దంతాలపల్లి, ఆగస్టు 23 : భవన నిర్మాణ హక్కుల సాధనలో భాగంగా నిర్వహిస్తున్న శిక్షణ తరగతులను విజయవంతం చేయాలని జిల్లా అధ్యక్షుడు ఉప్పలయ్య కోరారు. శుక్రవారం మండల కేంద్రంలో భవన నిర్మాణ కార్మికులతో పాటు వివిధ కార్మిక సంఘాల నాయకు లతో ఏర్పాటు చేసిన సమావేశంలో అయన మాట్లాడుతూ సెప్టెంబర్ 10న దంతాలపల్లిలో నిర్వహిస్తున్న కార్మికుల చైతన్య శిక్షణ తరగతు లను విజయవంతం చేయాలన్నారు. సమావేశంలో శ్రీశైలం, వీరన్న, మోహన్, కృష్ణ, రమేశ్, విష్ణు, బాబు, దేవయ్య, మాణిక్యం, చంద్రశే ఖర్, శ్రీకాంత్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ హాస్టల్ తనిఖీ

దంతాలపల్లి, ఆగస్టు 23 : మండలంలోని పెద్దముప్పారం ఎస్సీ హాస్టల్‌ను శుక్రవారం ఎంపీడీవో వివేక్‌రామ్ తనిఖీ చేశారు. హాస్టల్ లోని రూములు, వంట గది, పరిసరాలను పరిశీలించారు. సిబ్బందితో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. హాస్టల్‌లో మురికి నీరు నిల్వ కుండా చూసి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. విద్యా ర్థులకు అందించే భోజనం నాణ్యంగా ఉండాలని తెలిపారు. కార్యక్ర మంలో ఎంపీవో అప్సర్‌పాషా, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆలయ పూజారి తొలగింపుపై సమావేశం

కురవి(సీరోలు), ఆగస్టు 23: సీరోలు మండలం ఉప్పరగూడెం జీపీలో శుక్రవారం పంచాయతీ కార్యదర్శి శ్రావణి అధ్యక్షతన అత్యవ సర సమావేశం నిర్వహించారు. ఉప్పరగూడెం రామాలయం, హను మాన్ టెంపుల్ పూజారి భిక్షపతి సరిగా విధులు వల్ల అతడిని తొల గించి మరో పూజారిని నియమించడానికి గ్రామపెద్దలు నిర్ణయిం చారు. రవి, సురేశ్, ఉప్పలయ్య, శ్రీనివాస్ పాల్గొన్నారు.

పాత పెన్షన్ విధానం అమలు చేయాలి

యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బండి నరసింహారావు

డోర్నకల్ : నినాదాలు చేస్తున్న యూటీఎఫ్ నాయకులు

డోర్నకల్, ఆగస్టు 23 : పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బండి నరసింహ రావు అన్నారు. శుక్రవారం జీవో నెం 28 ని రద్దు చేయాలని డోర్నకల్ జడ్పీహెచ్ఎస్ పాఠశాల అవరణలో ఆగస్టు 24 బ్లాక్ డే గా పురస్కరించుకుని భోజన విరామ సమయంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ...ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చి హమీ మేరకు సీపీఎస్ విధానం రద్దు చేసి ,పాత పెన్షన్ విధానం అమలు చేయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ అధీకారంలో ఉన్న నాలుగు రాష్రాలల్లో సీపీఎస్ విధానం రద్దు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్ర మంలో యూటీఎఫ్ నాయకులు అప్పి రెడ్డి, సాహెబ్ అలీ, శంకర్, అమీనా, సీతారాములు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

సీపీఎస్‌ను వెంటనే రద్దు చేయాలి

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ఇచ్చిన హామీ మేరకు సీపీఎస్ విధా నాన్ని వెంటనే రద్దు చేయాలని టీఎస్‌యూటీఎఫ్ మండల అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్ అన్నారు. శుక్రవారం డోర్నకల్‌లో టీఎస్‌యూటీఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...జీవో నెం 28ను రద్దు చేయాలన్నారు. కార్యక్రమంలో యూటీఎఫ్ ప్రధాన కార్యదర్శి శివ ప్రసాద్, సీనియర్ నాయకులు సోమనబోయిన శ్రీనివాస్, సామెబ్ అలీ, శంకర్, అమీనా, రాములు, సీతారాములు, రేణుక, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

నర్సింహులపేటలో..

నర్సింహులపేట : కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం (సీపీఎస్)ను రద్దు చేయాలని టీపీటీఎఫ్ మండల అధ్యక్షుడు వేణుగోపాల్ డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో సీపీఎస్ విధానానికి వ్యతిరే కంగా నిరసన తెలియజేస్తూ ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరయ్యారు. హెచ్‌ఎం కొండ్రెడ్డి శ్రీనివాస్, పీ శ్రీను, కృష్ణ, యాక సాయిలు, జగన్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

మరిపెడలో..

మరిపెడ : ఉద్యోగ, ఉపాధ్యాయులకు గుదిబండగా మారిన నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని సీపీఎస్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి లింగాల మహేశ్‌గౌడ్ డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో స్థానిక విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం నాలుగు రాష్ట్రాల్లో సీపీఎస్‌ను రద్దుచే సిందని తక్షణమే తెలంగాణలో సైతం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పాత పెన్షన్ విధానాన్ని అమలు చేసి ఉద్యోగుల కుటుంబాల్లో వెలుగులు నింపాలన్నారు. హెచ్‌ఎం హర్జన, ఉపాధ్యాయులు మంగీలాల్, కవిత, వెంకటేశ్వరరావు, ఆదిలక్ష్మి, సందీప్‌కుమార్ ఉన్నారు.

సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షుడిగా నందులాల్ నాయక్

మహబూబాబాద్ రూరల్, ఆగస్టు 23 : సేవాలాల్ సేన మానుకోట జిల్లా అధ్యక్షుడిగా మండల శివారు శనిగపురంనకు చెందిన గుగులోత్ నందులాల్ నాయక్ నియమితులయ్యారు. శుక్రవారం పట్టణ కేంద్రం లో నిర్వహించిన సేవాలాల్ సేన ముఖ్య నాయకుల సమావేశంలో సేవా లాల్ సేన వ్యవస్థాపక అధ్యక్షుడు భూక్యా సంజీవ్ నాయక్, రాష్ట్ర కో కన్వీ నర్ ధరావత్ వెంకన్న నాయక్ నియా మక పత్రాన్ని అందజేసినట్లు పేర్కొ న్నారు. తన ఎన్నికకు సహకరించిన వారికి నందులాల్ నాయక్ కృతజ్ఞతలు తెలిపారు.

విష జ్వరంతో చిన్నారి మృతి

నిత్యశ్రీ (ఫైల్)

గీసుగొండ, ఆగస్టు 23: విష జ్వరంతో చిన్నారి మృతి చెందిన ఘట న వరంగల్ జిల్లా గీసుగొండ మండ లంలోని విశ్వనాథపురంలో శుక్రవా రం జరిగింది. కుటుంబ సభ్యుల వివ రాల ప్రకారం.. గ్రామానికి చెందిన దూల మహేందర్-శ్రీలత దంపతుల కుమార్తె నిత్యశ్రీ (9) వరంగల్‌లోని ఓ ప్రైవేట్ పాఠశాలలో నాలుగో తరగతి చదువుతున్నది. 20న నిత్యశ్రీకి జ్వరం రావడంతో తల్లిదండ్రులు స్థానిక వైద్యుడిని సంప్రదించి సిరప్ వాడ టంతో తగ్గింది. గురువారం చిన్నారికి వాంతులు, విరేచనాలు కావడంతో హనుమకొండలోని ఓ ప్రైవేట్ దవా ఖానకు తరలించారు. చికిత్స అంది స్తుండగా బ్రెయిన్ స్ట్రోక్ వచ్చి చనిపో యినట్టు తల్లిదండ్రులు తెలిపారు.

అన్నలు నా బిడ్డ జీవితాన్ని నాశనం చేశారు

- ఏడేండ్లు సేవ చేయించుకొని హతమార్చారు
- భోరున విలపిస్తున్న రాధ తల్లిదండ్రులు

ఇంటిముందు విలపిస్తున్న రాధ తల్లిదండ్రులు పోచమ్మ, బాలయ్య

కాప్రా, ఆగస్టు 23: 'అమ్మా, నాకు ఉద్యోగం దొరకబోతోంది, త్వరలోనే మన కష్టాలు తీరుతాయి' అందరూ జాగ్రత్తగా ఉం డండి అంటూ ఇంటి నుంచి వెళ్లిన పల్లెపాటి రాధ అటు నుంచి అటే అదృశ్యమై పోయిం దనీ, ఏడేండ్ల తర్వాత విగతజీవిగా తిరిగి వచ్చిందని మావోయిస్టు రాధ అలియాస్ నీల్సో తల్లిదండ్రులు పల్లెపాటి పోచమ్మ, పల్లె పాటి బాలయ్య భోరున విలపిస్తున్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లా తుర్కపల్లి మండలం వెంకటాపురం గ్రామానికి చెందిన పల్లెపాటి బాలయ్య జీవనోపాధి కోసం కుటుంబంతో 35 ఏండ్ల క్రితం కాప్రాలోని ఇందిరానగర్‌కు వచ్చాడు. ఆయనకు భార్య, ఇద్దరు కొడు కులు, ఇద్దరు కుమార్తెలు. చిన్న కుమార్తె రాధ అలియాస్ నీల్సో డిప్లొమా ఇన్ మెడికల్ ల్యాబ్ టెక్నాలజీ (డీఎంఎల్‌టీ)కోర్సు పూర్తి చేసింది. మహిళలను చైతన్యం చేసేందుకు, వరకట్న దురాచారాలను, మద్యం వంటి చెడు అలవాట్లనుంచి కుటుంబాలను దూరం చేసేం దుకు ఆమె స్వచ్ఛంద సంస్థలో చేరింది. చక్క టి గొంతు, తెలివితేటలు, సమాజాన్ని చైతన్య పరిచాలనే దృక్పథం నచ్చి ఆమెను స్వచ్ఛంద సంస్థ వారు చేర్చుకున్నారు. ఆ సంస్థవారే తమ బిడ్డను ఉద్యమం బాట పట్టిస్తారని ఊహించలేదని తల్లిదండ్రులు వాపోతున్నా రు. 2017లో 17 ఏండ్ల వయస్సులో రాధ తమను విడిచి వెళ్లిందని, ఎంత వెతికినా దొర కలేదని చెప్పారు. ఆమె మావోయిస్టుల దళం లో చేరినట్టు మూడేండ్ల క్రితం తెలిసిందని అన్నారు. ఈ నెల 19న ఆమె మృతి చెందిం దని, భద్రాచలం వద్ద మృతదేహం ఉన్నట్టు సమాచారం వచ్చిందని తెలిపారు. రాధను ఇన్‌ఫార్మర్ నెపంతో మావోయిస్టులే చంపా రని చెప్పారు. ఆమె ఉద్యమానికి ద్రోహం తల పెట్టే వ్యక్తి అయితే ఏడేండ్లు ఎలా పనిచేస్తుం దని ప్రశ్నించారు. దళితురాలు అయినందునే కోవర్టు ఆరోపణతో హతమార్చారని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఎంతోమంది ఎన్నో ఏండ్లు నక్సల్స్‌గా పనిచేసి ఏదో ఒక దశలో లొంగి పోయి జనజీవన స్రవంతిలో కలిశారని, తన బిడ్డకు మాత్రం ఆ అవకాశం లేకుండా చేశా రని విలపించారు. 'ఏడేండ్లు సేవ చేయించు కున్నారు, నా బిడ్డను ఎలా చంపాలనిపించిం దయ్యా మీకు' అని తల్లి పోచమ్మ గొల్లు మంది. పేదరికంలో ఉన్న తమ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని విజ్ఞప్తిచేశారు.

వనపర్తి జిల్లాలో దాహం.. దాహం

- నిలిచిన మిషన్ భగీరథ సరఫరా
- తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలు

వనపర్తి, ఆగస్టు 23 (నమస్తే తెలంగాణ) : వన పర్తి జిల్లాలో దాహం కేకలు వినిపిస్తున్నాయి. ఐదు రోజులుగా మిషన్ భగీరథ నీటి సరఫరా నిలిచిపో వడంతో ప్రజలు తాగునీటి కోసం తంటాలు పడు తున్నారు. భగీరథ పైపులైన్‌కు అదనంగా పెద్దమం దడి మండలం బుగ్గపల్లితండా వద్ద ప్రత్యేక ప్లాంటే షన్ ఏర్పాటు చేశారు. ఈ పథకంలోనే దాదాపు 57 కిలోమీటర్ల ప్రత్యేక లైన్‌కు ఆరుచోట్ల వాల్వ్‌లు ఏర్పాటు చేయలేదు. వేసవిలో చేయాలనుకున్నా నీటిఎద్దడి ఏర్పడుతుందన్న కారణంతో అప్పట్లో అధికారులు విరమించుకున్నారు. ప్రస్తుతం ఈ పనులు చేపట్టడంతో జిల్లాలోని సగభాగానికిపైగా పట్టణాలు, గ్రామాలకు నీటి సరఫరా నిలిచిపో యింది. దీనికితోడు రాజపేట సమీపంలో భగీరథ పైపులైన్ పగలడంతో నీటి సమస్య మరింత తీవ్ర మైంది. కొన్ని ప్రాంతాల్లో అధికారులు ట్యాంకర్ల ద్వారా సరఫరా చేస్తున్నా ప్రజలకు సరిపోవడం లేదు. స్థానికంగా అందుబాటులో ఉన్న వ్యవసాయ బోరుమోటర్లను ఆశ్రయిస్తున్నారు. భగీరథ పథ కంలో పలు పోస్టులు ఖాళీలు ఉండటంతో పర్య వేక్షణ కొరవడిం దన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. మిషన్ భగీరథ ఈఈ మేఘారెడ్డి మాట్లాడుతూ పైపులైన్లను అను సరించి కొన్ని వాల్వ్‌లు ఏర్పాటు చేయడం కోసం నీటి సరఫరాను నిలిపివేసినట్టు తెలిపారు. రెండు రోజుల్లో పూర్తి చేయాలనుకున్నా వర్షాల కార ణంగా ఆటంకం ఏర్పడిందని పేర్కొన్నారు.

జగత్‌పల్లి సమీపంలో ఎయిర్‌వాల్వ్ గుంతలోంచి నీటిని తొలగిస్తున్న దృశ్యం

'తల్లి స్వార్జిత ఆస్తిపై పిల్లలకు హక్కులు ఉండవు'

హైదరాబాద్, ఆగస్టు 23 (నమస్తే తెలంగాణ): తల్లి స్వార్జిత ఆస్తిపై పిల్ల లకు హక్కులు ఉండవని, స్వార్జిత ఆస్తిని తనకు ఇష్టం వచ్చిన వాళ్లకు ఇచ్చే అధికారం తల్లికి ఉంటుందని హైకోర్టు కీలక తీర్పు చెప్పింది. హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లో సుశీల్ అగర్వాల్ అనే మహిళకు భర్త నుంచి సంక్రమించిన ఇంటిని ముగ్గురు కుమారులకు సమానంగా పంచకుండా పెద్దకుమారుడి పేరుతో గిఫ్ట్ సెటిల్మెంట్ డీడ్ చేయడాన్ని సివిల్ కోర్టు సమర్థించింది. దీన్ని సవాల్ చేస్తూ భజరంగ్‌లాల్ అగర్వాల్ అనే వ్యక్తి హైకోర్టులో దాఖలు చేసిన అప్పీల్ పిటిషన్‌ను జస్టిస్ మౌసమీ భట్టాచార్య, జస్టిస్ ఎంజీ ప్రియదర్శిని ధర్మాసనం కొట్టివేసింది. ఆ ఆస్తిని ఉమ్మడి కుటుంబ ఆస్తిగా ప్రకటించాలన్న వాదన చట్ట వ్యతిరేకమని తేల్చింది. ఆ ఆస్తి యజమానిగా తల్లికే పూర్తి హక్కులు ఉంటాయని తీర్పు చెప్పింది.

ఆ అధికారం ఐటీడీఏ పీవోలకు లేదు

- సివిల్ సూట్ల విచారణపై హైకోర్టు స్పష్టీకరణ
- పెండింగ్ సూట్లను కలెక్టర్లకు అప్పగించాలని తీర్పు

హైదరాబాద్, ఆగస్టు 23 (నమస్తే తెలంగాణ): ఏజెన్సీ ప్రాంతాల్లో సివిల్ సూట్లను విచారించే అధికారం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి (పీవో)కి లేదని హైకోర్టు కీలక తీర్పు వెలువరించింది. ఏజెన్సీ చట్ట నిబంధనల ప్రకారం సివిల్ సూట్లపై విచారణ జరిపే అధికారం జిల్లా కలెక్టర్లకు మాత్రమే ఉన్నదని, ఆ అధికారాన్ని ప్రభుత్వ అదనపు ఏజెంట్లుగా పీవోలకు కట్టబెట్టడం చెల్లదని స్పష్టం చేసింది. 2002లో